క్లుప్తంగా

బీఓఎస్ చైర్‌పర్సన్‌గా డాక్టర్ సౌజన్య



కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీ గణితశాస్త్ర విభాగం బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా ఆ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జీబీఎస్ఎల్ సౌజన్యను నియమించారు. కేయూ రిజిస్ట్రార్ ఆచార్య శ్రీనివాస్‌రావు మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. సౌజన్య 25 సంవత్సరాల బోధన అనుభవం కలిగి ఉన్నారు. ప్రస్తుతం మహిళా పీజీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు.

డీపీఆర్‌ఓను కలిసిన ఉర్దూ జర్నలిస్టులు



న్యూశాయంపేట : ఇటీవల వరంగల్ జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారిగా అదనపు బాధ్యతలు చేపట్టిన మహ్మద్ అయూబ్‌ను మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలోని ఆయన కార్యాలయంలో గ్రేటర్ వరంగల్‌కు చెందిన వివిధ ఉర్దూ పత్రికల జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అక్బర్ జీయా, మహ్మద్ హుస్సేన్, ఇస్మాయిల్ జబి, ఫజలుల్ రహమాన్, అక్తర్ హుస్సేన్, సాదక్ హుస్సేన్, మిర్జా ఫతఉల్లా బేగ్ రియాజ్ పాల్గొన్నారు.

రేపు రక్తదాన శిబిరం

హన్మకొండ : హనుమకొండ నక్కలగుట్టలోని టీఎస్ఎన్పీడీసీఎల్ అతిథి గృహంలో ఈనెల 21న రక్తదానం శిబిరం నిర్వహించనున్నట్లు ఎన్పీడీసీఎల్ హనుమకొండ ఎస్ఈ వెంకటరమణ తెలిపారు. రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొనాలని కోరారు.

రేపు సమావేశం

నయీంనగర్: ఈ నెల 21న వరంగల్ రైల్వే స్టేషన్ వద్ద శరణ్య హోటల్‌లో సాయంత్రం 4 గంటలకు ప్రజాశాంతి పార్టీ సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్స్ శ్రీజలగం రాజు, మాడ కళ్యాణ్ కుమార్‌లు తెలిపారు. సమావేశంలో పార్టీ అధ్యక్షుడు కేఏ. పాల్ ప్రసంగిస్తారని మంగళవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

మెగా డీఎస్సీని వెంటనే ప్రకటించాలి



హన్మకొండ అర్బన్ : రాష్ట్రంలో ఖాళీ ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మెగా డీఎస్సీని ప్రకటించాలని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహించి, అనంతరం హనుమకొండ డీఆర్ఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ తొమ్మిదేళ్లుగా కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేయకుండా నిరుద్యోగులను మోసం చేస్తోందన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధనసరి సురేష్, ఉపాధ్యక్షులు సుమన్, సహాయ కార్యదర్శి హరిబాబు, నాయకులు కె.రంజిత్, పి.అశోక్, రవికుమార్, నాగరాజు, కుమార్, సక్రు, న్యూడెమోక్రసీ నాయకులు బాలరాజు పాల్గొన్నారు.

ఇద్దరికి తీవ్ర గాయాలు

కాజీపేట రూరల్ : రైల్వే హైటెన్షన్ విద్యుత్ షాక్‌తో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలైన సంఘటన సోమవారం కాజీపేట జంక్షన్‌లోని పాత రైల్వే స్టీమ్ లోకోషెడ్ సమీపంలో జరిగింది. మంగళవారం స్థానికులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం. కడిపికొండ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న మునిగాల తరుణ్, పంగ వివేక్‌పాల్, మరో ముగ్గురు కలిసి ఐదుగురు సోమవారం వినాయకచవితి సందర్భంగా స్నేహితులందరూ బయటికి వచ్చారు. అందరూ కలిసి నటుచుకుంటూ పాత లోకోషెడ్ సమీపం మీదుగా కాజీపేటకు వెళ్తున్నారు. తరుణ్ పాత లోకోషెడ్ సమీపంలో ఒక్కసారిగా తన చేతిలోని తాడును పైకి విసిరినట్లు తెలిపారు. ఆ తాడు మొదట చివర తరుణ్ చేతిలో ఉండటంతో రెండవ చివర రైల్వే హైఓల్టేజీ విద్యుత్ వైర్‌కు తాకడంతో ఒక్కసారిగా విద్యుత్ ప్రసారమై క్షణాల్లో తరుణ్ షాక్‌గురైనట్లు తెలిపారు. పక్కనే ఉన్న స్నేహితుడు వివేక్‌పాల్‌కు తాకడంతో అతడు కింద పడిపోయినట్లు తెలిపారు. ప్రస్తుతం తరుణ్, వివేక్‌లు ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై రైల్వే పోలీసులను వివరణ అడుగగా తమకు ఎలాంటి సమాచారం, ఫిర్యాదు గానీ రాలేదని చెప్పారు.



కాశిబుగ్గ: మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ నరేంద్రకుమార్



హన్మకొండ అర్బన్ : మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ మానస రాంప్రసాద్



మడికొండ : మెట్టుగుట్టపై ఆలయంలో పూజలు చేస్తున్న అరూరి విశాల్

కొలువుదీరిన గణనాథులు

గణపతి నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని గ్రేటర్‌పరిధిలోని మడికొండ, ఉనికిచర్ల, టేకులగూడెం, రాంపూర్, ఆయా డివిజన్లలోని కాలనీల్లో, వాడవాడల్లో గణపతి విగ్రహాలు వెలిశాయి. ఉదయం నుంచి మహిళలు, యువకులు, ప్రజలు, భక్తులు, గణపతి విగ్రహాలను బ్యాండ్ మేళాలతో, మహిళల కోలాటాలు, పూజారుల మంత్రోచ్ఛరణలతో ఘనంగా ప్రతిష్ఠించారు. అన్ని మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. మెట్టుగుట్టపై ఆలయంలో పూజలు అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ కార్యదర్శి అరూరి విశాల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్





దేశాయిపేట : పూజలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులు, ఖిలావరంగల్ : మట్టి విగ్రహం చేసిన చిన్నారి



కాజీపేట: లక్ష గరికలతో దర్శనమిస్తున్న దృశ్యం



కాజీపేట అర్బన్ : న్యూశాయంపేటలో పేపర్ గణేశుడు



హన్మకొండ : భన్సాల్ కళాశాలలో..



హన్మకొండ: పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ శ్రీహరి



కాజీపేట అర్బన్ : కడిపికొండలోని కళాయూత్..



హన్మకొండ: హనుమాన్‌నగర్-1లో..

పరిశుభ్రమైన ఆహారం అందజేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఫుడ్‌సేఫ్టీ అధికారి కృష్ణమూర్తి

ఖిలావరంగల్: అంగన్‌వాడీ పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారం ఇచ్చే క్రమంలో పరిశుభ్రతను పాటించాలని, దేవాలయ అర్చకులు ప్రసాదాలు తయారీ చేసే అవాసాలు, వినియోగించే పదార్థాలు, సరుకులు భద్రపరిచే గదులు పరిశుభ్రంగా ఉంచాలని ఫుడ్‌సేఫ్టీ అధికారి సీహెచ్.కృష్ణమూర్తి సూచించారు. నేను సురక్షిత ఆహారాన్ని అందిస్తాను అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం వరంగల్ మెప్మా కార్యాలయంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆధ్వర్యంలో ఆహార పరిశుభ్రత, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలు తదితర అంశాలపై జిల్లా పరిధి అర్చకులు, అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్చకులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ కల్పనాదేవి జయంతి

హన్మకొండ చౌరస్తా: హనుమకొండ చౌరస్తాలోని జయ ఆసుపత్రి వ్యవస్థాపకులు, మాజీ ఎంపీ కల్పనాదేవీ జయంతి సోమవారం నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ కానుగంటి శేఖర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆసుపత్రి ఆవరణలోని కల్పనాదేవి విగ్రహానికి పూలమాల వేసి పలువురు నివాళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 7వ డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, డాక్టర్ కోటిరెడ్డి, ఇబ్రహీం, అలీ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి



ఖిలా వరంగల్ : ప్రజాస్వామ్యంలో మన కోసం మన భవిష్యత్ కోసం నిజమైన నాయకుడిని ఎన్నుకునేందుకు 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ, ట్రాన్స్‌జెండర్లు తప్పనిసరిగా ఓటర్ నమోదు చేసుకోవాలని, ఓటు హక్కును వినియోగించుకోవాలని వరంగల్ జీఎం ఇండస్ట్రీస్, జిల్లా స్వీప్ నోడల్ అధికారి నరసింహమూర్తి సూచించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం వరంగల్ ఫోర్ట్‌రోడ్డులోని ఏఎస్ఎం కళాశాల, శివనగర్‌లో వేర్వేరుగా స్వీప్ నోడల్ అధికారుల ఆధ్వర్యంలో ఓటు నమోదు, హక్కు వినియోగంపై ట్రాన్స్‌జెండర్లకు అవగాహన కల్పించారు. సమావేశంలో తహసీల్దార్ నాగేశ్వరరావు, టాన్స్‌జెండర్స్ ప్రతినిధి లైలా, డీఆర్‌డీఏ ఏపీ డి.శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సుకుమారి, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

న్యూశాయంపేట : ముస్లిం సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 24 నిర్వహించే ముస్లిం డిక్లరేషన్ సంకల్ప సభను విజయవంతం చేయాలని మైనార్టీ రైట్స్ ప్రొటెక్షన్ ఫ్రంట్ అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌మహ్మద్ పిలుపునిచ్చారు. సోమవారం వరంగల్ నగరంలోని ఓ సమావేశ మందిరంలో మహ్మద్ నజీముద్దీన్ గిలానీ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న ముస్లిం, మైనార్టీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మహ్మద్ అబ్దుల్ తన్వీర్, సయ్యద్ మసూద్, రహీం, సిరాజుద్దీన్, మసూద్, మహ్మద్ అబ్దుల్లా పాల్గొన్నారు.

రోడ్డు పై బైఠాయించి కార్పొరేటర్ నిరసన

హన్మకొండ చౌరస్తా: కనీస నిబంధనలు పాటించకుండా కాంట్రాక్టర్ ఇష్టారీతిన రోడ్డు నిర్మాణ పనులను చేస్తున్నాడంటూ 10వ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు మంగళవారం పని జరుగుతున్న చోట నేలపై కూర్చుని నిరసన వ్యక్తం చేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు పది నెలల క్రితం డివిజన్‌లోని రాజ్‌పుత్ వాడకు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు మంజూరైందన్నారు. నెలల తరబడి పనులు ఎప్పుడూ చేస్తావంటూ కాంట్రాక్టర్ ఆదిల్‌పై వెంటపడగా ఈ రోజు తనకు కనీస సమాచారం లేకుండా పనులను ప్రారంభించాడని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయంపై వివరణ కోసం మున్సిపల్ డీఈ, ఏఈలకు ఫోన్ చేస్తే కనీసం లిఫ్ట్ చేయలేదని వాపోయారు.

సంక్షిప్త సమాచారం

విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

కాజీపేట రూరల్ : నిర్మల్ జిల్లా మామడ మండలం దిమ్మదుర్తిలో శుక్రవారం రాత్రి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహాన్ని ధ్వంసానికి కారుకులైన మనువాదులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని మంగళవారం షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కమిటీ ఉపాధ్యక్షుడు దళితరత్న కొమురయ్య, జాతీయ కార్యదర్శి అంబేడ్కర్ అవార్డు గ్రహీత పసునూరి మనోహర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రడపాక పరంజ్యోతి, రాష్ట్ర కార్యదర్శి ఎర్ర చంద్రమౌళి డిమాండ్ చేశారు.

ప్రముఖ డాక్టర్లకు వైద్యసేవ రత్న అవార్డు



హన్మకొండ: ప్రముఖ వైద్యులు డాక్టర్ మహేష్, డాక్టర్ రజనీకి మదర్ ఫౌండేషన్ వైద్య సేవారత్న అవార్డులు ప్రదానం చేసింది. నిత్యం అందుబాటులో ఉంటూ సంపాదనే ధ్యేయంగా కాకుండా మానవ సేవయే మాధవ సేవగా నమ్మి, ఎన్నో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ఉచితంగా ప్రజలకు వైద్య సేవలు, అవసరమైన ఔషధాలు అందిస్తూ వైద్య వృత్తికే వన్నె తీసుకువస్తున్న స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ రజనీన్న పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ మహేష్‌ను ఫౌండేషన్ వైద్య సేవారత్న అవార్డుకు ఎంపిక చేసింది. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని హాస్పిటల్‌లో ఫౌండేషన్ అధ్యక్షుడు మోటె చిరంజీవి, సలహా కమిటీ సభ్యుడు డాక్టర్ నాగంపల్లి కిరణ్‌కుమార్ అవార్డు ప్రదానం చేసి సన్మానించారు.

కొనసాగుతున్న దీక్షలు

కేయూ క్యాంపస్ : రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల్లోని కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో కేయూలోని పరిపాలనాభవనం ఎదుట నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు మంగళవారం కొసాగాయి. ఈ దీక్షలు 16వ రోజుకు చేరుకున్నాయి. కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్‌లోథ్, డాక్టర్ అనిల్‌కుమార్, ఎస్.కుమార్, కె.శ్రీధర్‌కుమార్, ఆర్‌డి. ప్రసాద్,వీణ, పాల్గొన్నారు.

మూడో రోజు దీక్షలో ఉద్యమకారుడు

మడికొండ : తెలంగాణ ఉద్యమకారుడు మడికొండకు చెందిన వల్లెపు భాషా(శ్రీనివాస్)మూడో రోజు తన కుటుంబ సభ్యులతో కలిసి నిరసన దీక్ష నిర్వహించారు. వారికి మద్దతుగా బీఎస్పీ వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థి మాదరపు రవికుమార్ మద్దతు తెలిపారు. మరుపట్ల నవీన్, మహిళా కన్వీనర్ సిరికొండ లత, కోకన్వీనర్ గడ్డం రజిత, గడ్డం రాజేశ్వరీ, సాయిలు, రాజేశ్వరీ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ బాటిళ్లు రీసైక్లింగ్ మిషన్‌లో వేయాలి

కాజీపేట రూరల్ : కాజీపేట రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులు తాగి పడేసిన ప్లాస్టిక్ వాటర్ బా టిళ్లను రీసైక్లింగ్ మిషన్‌లో వేయాలని స్థానిక రైల్వే చీఫ్ హెల్త్ ఇన్స్‌పెక్టర్ డి.రాజేష్ అన్నారు. రైల్వే స్టేషన్‌లో స్వచ్ఛ భారత్-స్వచ్ఛ క్లీన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్టేషన్‌లో ప్రయాణికులకు అధికారులు అవగాహన కల్పించారు.

పోరాట ఫలితమే మహిళా రిజర్వేషన్ బిల్లు



హన్మకొండ : అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దృశ్యం

హన్మకొండ: భారత జాతీయ మహిళ సమాఖ్య పోరాట ఫలితంగానే కేంద్రం దిగి వచ్చి మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకొస్తుందని ఆ సమాఖ్య హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంచాల రమాదేవి అన్నారు. పార్లమెంట్‌లో మహిళా బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా మంగళవారం హ నుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జాతీయ మహిళా సమాఖ్య నాయకులు, మహిళ రిజర్వేషన్ ఉద్యమ నాయకురాలు గీతా ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, భారత జాతీయ మహిళ సమాఖ్య నాయకులు దీన, మరియా, లక్ష్మి, పల్లవి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం

వరంగల్ చౌరస్తా : భారత వనితకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక గౌరవ స్థానం కల్పించారని బీజేపీ వరంగల్ తూర్పు నాయకుడు కుసుమ సతీష్ అన్నారు. మంగళవారం వరంగల్ హెడ్‌పోస్టాఫీస్ సెంటర్‌లో ప్రధాన నరేంద్ర మోదీ చిత్రపటానికి మహిళలతో కలిసి క్షీరాభిషేకం చేశారు. వెంకటరమణ, హరిశంకర్, రఘునారెడ్డి, వెంకటేర్లు, శ్యాం, వెంకటేశ్వర్లు, రాజు, తదితరులు పాల్గొన్నారు.



వరంగల్ చౌరస్తా : ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నేతలు

హసన్‌పర్తి: బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గరిగె మాధవి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

కురుమల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే అరూరి రమేష్

హసన్‌పర్తి: రాష్ట్ర ప్రభుత్వం కురుమల సంక్షేమానికి పెద్దపీట వేసిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. మండలంలోని జయగిరికి చెందిన కురుమ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మంజూరైన రూ.10 లక్షల ప్రొసీడింగ్ ప్రతిని మంగళవారం ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రాణి, నాయకులు పంజాల కుమారస్వామి, రమేష్, కొంగటి రాజు, అనిల్, గోపు కొముర‌య్య, ప్రభాకర్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

నగరంలోని 1వ డివిజన్ ముచ్చర్లకు చెందిన బొక్క అనురాధకు రూ.28వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును సోమవారం ఎమ్మెల్యే రమేష్ అందజేశారు. హన్మకొండలోని ఎమ్మెల్యే స్వగృహంలో కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, చిర్ర శ్రవణ్, మట్టెడ కర్ణాకర్, అనిల్, బొక్క ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రొసీడింగ్ కాపీని అందజేస్తున్న ఎమ్మెల్యే రమేష్

భారీగా చేరికలు...

మండలంలోని దేవన్నపేటకు చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రమేష్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కార్యక్రమంలో ఆత్మ డైరెక్టర్ పంజాల భూపాల్, మాజీ సర్పంచ్ చుంచు రవి, పీఏసీఎస్ డైరెక్టర్లు విజేందర్, వాసుదేవరెడ్డి, మైకేల్ తదితరులు పాల్గొన్నారు.

యువతను నట్టేట ముంచిన 'చల్లా'

- బీజేపీ నాయకుడు, డాక్టర్ కాళీప్రసాదరావు

మామునూరు: పరకాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిపై తిరుగుబాటు మొదలైందని, టెక్స్‌టైల్స్ పార్కు ఏర్పాటుతో జీవనోపాధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మాయమాటలు చెప్పి నేడు యువతను నట్టేట ముంచారని బీజేపీ నేత డాక్టర్ కాళీప్రసాద్, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఆరోపించారు. మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా మంగళవారం ఖిలావరంగల్ మండలం బొల్లికుంటలో 17వ డివిజన్ అధ్యక్షుడు నవీన్ యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీ నేతలతో కలిసి వారు పర్యటించారు. ప్రధాని మోదీ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికి వెళ్లి వారు వివరించారు. అంతకు ముందుగా గ్రామశివాలయంలో వారు బీజేపీ నేతలతో కలిసి శివలింగాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజవర్గంలో మెడికల్ కాలేజీ, ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలు లాంటి ఏమీ లేవని, ఏమైన తన కాంట్రాక్ట్ పనులు కోసం రోడ్లు, భవనాలు తప్ప ఏమీ చేయలేదని ఆరోపించారు. సమావేశంలో బీజేపీ నేతలు తుమ్మ సమ్మిరెడ్డి, దొంతి మురళీధర్‌రెడ్డి, బొజ్జం విజయ్, రాజిరెడ్డి, కీర్తిరాజు, వంగాల సత్యానారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చిన్న, రాము, రాజ్‌కుమార్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ కాళీప్రసాద్, భిక్షపతి

వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



హన్మకొండ: నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



కాశిబుగ్గ: దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

హన్మకొండ: మాదిగల చిరకాల వాంఛ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్- టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇల్లందుల రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మేడ స్వామి, నాయకులు జన్ను సంజీవ, రాకేష్, తిరుపతి, అనిల్‌కుమార్, వెంకన్న, రమేష్, రాజు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ మంద రాజు డిమాండ్ చేశారు. మంగళవారం ఏడో రోజు కాశిబుగ్గ జంక్షన్‌లో కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. దీక్షలో తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు నలిగంటి చంద్రమౌళి, ప్రసాద్, ఎంఎస్పీ నాయకులు ఈర్ల కుమార్, ఇమ్మానియేల్, కుమారస్వామి పాల్గొన్నారు.

హసన్‌పర్తి: ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉంటానని బీజేపీ తన మాటను నిలుపుకోకపోవడం సిగ్గుచేటు అని రిటైర్డ్ ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. తహసీల్ కార్యాలయం ఎదుట చేపట్టిన దీక్ష మంగళవారం రెండో రోజు చేరుకుంది. కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా కో-ఆర్డినేటర్ రాజారపు బిక్షపతి, ఎమ్మార్పీఎస్ మండల మాజీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, ఎంఈఎఫ్ మండల అధ్యక్షుడు జన్ను లక్ష్మణ్, నాయకులు సాంబరాజు, వీరస్వామి, పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న మేయర్ సుధారాణి

వరంగల్ చౌరస్తా : వరంగల్ జేపీఎన్ రోడ్డులోని స్వపన్ జువెల్లర్స్ ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను మంగళవారం వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సారి కూడా తమ ఆరాధ్యదైవ కులదేవతల పూజించే కార్యక్రమానికి నగర మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్‌కు చెందిన వీరు ప్రతి సంవత్సరం విశ్వకర్మ వేడుకలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సీఐడీ ఏసీపీ హతిరాంనాయక్, ప్రముఖులు హరీష్, నిర్వాహకులు స్వపన్‌ను సన్మానించారు.